




# మనం

చిత్తూరు | తిరుపతి

గురువారం 30 - ఏప్రిల్ - 2026

4 పేజీలు





# మొలకల పౌర్ణమి పూజలకు సర్వం సిద్ధం

### పట్టు వస్తువుల సమర్పణకు టీటీడీ పాలకమండలి సభ్యుడు

**సోమల ఏప్రిల్ 29 మనం న్యూస్** :మొలకల పౌర్ణమి ఉత్సవాలకు సిద్ధమైన శ్రీ నీల భూదేవి సమేత పురుష వెంకటేశ్వర స్వామి ఆలయం. పుంగనూరు తిరుపతి ప్రధాన రహదారిలో సోమలకు అతి సమీపంలో వెలసిన శ్రీ నీలా భూదేవి సమేత పరుష వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు ప్రతి ఏడాది మొలకల పౌర్ణమి రోజున ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలో ఈ ఏడాది మే ఒకటి రెండవ తేదీలలో ఉత్సవాల నిర్వహణకు వంశపారంపర్య ధర్మకర్త మల్లికార్జునయ్య ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు ఒకటవ తేది శుక్రవారం ఉదయం అభిషేక పూజలు అనంతరం విశేష అలంకరణలో మంగళ హారతి సమర్పిస్తారు. తరువాత నరివేపానికొండ గిరి ప్రదక్షిణ 9 గంటలకు ప్రారంభమవుతుంది. 10 గంటలకు స్వామి వారికి అత్యంత వైభవముగా కళ్యాణం ఏర్పాటు చేశారు. 12 గంటలకు అన్నదానం




జరుగుతుంది. అనంతరం కల్యాణోత్సవానికి హాజరైన గ్రామ ప్రజలచే పూజలు రాత్రి 7 గంటలకు మహా మంగళహారతి తదుపరి వేకువ జాము వరకు పూజలు కొనసాగుతాయి. భక్తుల కోసం రాత్రి జాగారానికి వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**పట్టు వస్త్రాల సమర్పణ:-**

శ్రీ నీలా భూదేవి సమేత పరుష వెంకటేశ్వరా స్వామివారి కళ్యాణానికి పట్టు వస్త్రాల సమర్పణకు టీటీడీ పాలకమండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయం వద్ద చలువ పందిరిలతోపాటు విద్యుత్ దీపాలు పూలతో అలంకరణలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాలను కరకమందకు చెందిన చంద్రశేఖర్, చినబాబు బీటీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ మునిరత్నం అర్చకులు పాగోండ వేణుగోపాల్ స్వామి లు పర్యవేక్షిస్తున్నారు.

# తెలుగుదేశం పార్టీని కొత్త తరానికి దగ్గర చేయడమే నారా లోకేష్ లక్ష్యం-!

### ప్రతిష్టమైన నిర్మాణమే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం-!

### గెలిచి ఓడిన సగర్వంగా ఎగిరేది పసుపు జెండా మాత్రమే-!

### టిడిపి నాయకుడు గుంటూరు మురళి

**పూతలపట్టు ఏప్రిల్ 29 మనం న్యూస్** : తెలుగుదేశం పార్టీని కొత్త తరానికి దగ్గర చేయడమే వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ముఖ్య లక్షమని ప్రతిష్టమైన నిర్మాణమే ఆయన యొక్క ముఖ్య ఉద్దేశమని నారా లోకేష్ తెలుగుదేశం పార్టీకి అసలైన బలమని పూతలపట్టు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటూరు మురళి అభిప్రాయపడ్డారు బుధవారం మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకారం అత్యంత వైభవంగా జరిగింది పార్టీ జాతీయ అధ్యక్షులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ బాబు బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు నారాలోకేష్ బాబుతో పాటు 252మంది నూతన కార్యవర్గ సభ్యులుగా ప్రమాణం చేశారన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయంలో యువతను చైతన్య నింపడంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు 44 ఏళ్ల చరిత్రలో ఎన్నో సవాళ్లు ఎదురైనా పసుపు జెండా పౌరుషం ఎక్కడ తగ్గలేదన్నారు ఓటమితో కొన్ని పార్టీలు మరుగైన ప్పటికీ గెలిచి ఓడిన సగర్వంగా ఎగిరేది పసుపు జెండా మాత్రమేనని ఆయన పేర్కొన్నారు బలమైన క్యాడర్ కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీని ఆయన పేర్కొన్నారు యువత ఆలోచనలకు అనుగుణంగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు నారా లోకేష్ చేయబోతున్న కృషిని ఆయన కొనియాడారు జన్ జి మిలియన్స్ కు మరింత చేరువ చేయడము ఇప్పుడు నారా లోకేష్ ముందున్న ప్రధాన లక్ష్యమన్నారు యువత ఆలోచనలకు అనుగుణంగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లో తీసుకెళ్లడానికి నారా లోకేష్ బాబు కృషి చేయబోతున్నారని ఆయన అన్నారు కొత్త తరానికి నాయకత్వాన్ని వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యా శాఖ మంత్రినారా లోకేష్ బాబు అందించబోతున్నారు.

# “ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం “

### ఆదర్శ ప్రాథమిక పాఠశాల హెచ్ యం భీమినేని మునికృష్ణ నాయుడు స్పష్టీకరణ .

**తిరుపతి ఏప్రిల్ 29 మనం న్యూస్:** ప్రభుత్వ పాఠశాల లు బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమినేని మునికృష్ణమనాయుడు అన్నారు. బుధవారం తిరుపతి కార్పొరేషన్ పరిదిలోని పట్నాలు వీదిలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాల హెచ్ యం మునికృష్ణ నాయుడు పాఠశాలలోని ఉపాధ్యాయులతో కలసి పాఠశాల ఆవాస ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం,విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా పనిచేస్తామని ఇంటింటికి వెళ్లి 5 సంవత్సరములు నిండిన పిల్లలను తమ పాఠశాలలో చేర్పించమని కోరుతూ కరపత్రాలు అందజేశారు .ఆవాస ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, అంగన్వాడీ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సహకరించాలని పిలుపునిచ్చారు. తమ పాఠశాలలో వున్న



ప్రత్యేకతలు, విశాలమైన తరగతి గదులు ,చక్కటి వాతావరణం ,పచ్చని చెట్లు, బాలబాలికలకు వేరు వేరుగా మరుగుదొడ్లు, హ్యాండ్ వాష్ కొరకు కుళాయిలు ,చుట్టూ ప్రహరీ గోడలు ప్రత్యేకంగా లైబ్రరీ గది, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలు యూనిఫోమ్ ,పాఠ్యపుస్తకాలు ,షూస్ ,బ్యాగులు, మధ్యాహ్న భోజనం పథకం ఇలా చాలా సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యంగా తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి విద్యార్థికి పదహైదు వేల రూపాయలు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు .ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి వేలకు వేల రూపాయలు ఫీజులు చెల్లించడం ద్వారా ఆర్థికంగా నష్టపోతు న్నారని ,అదే తల్లికి వందనం డబ్బులను మీ పిల్లల పేరు మీద ఫిక్సెడ్ డిపాజిట్ చేయడం వలన భవిష్యత్ లో వారి పై చదువులకు,ఇతర అవసరాలకు ఆర్థికంగా భరోసాగా ఉంటుందని తెలిపారు.పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం ,ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా మోడల్ పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రతి తరగతికి ఒక టీచర్ ను నియమించడం ద్వారా ,విద్యారంగానికి ,విద్యా ప్రమాణాల పెంపునకు తోడ్పాటు అందిస్తున్న విషయాన్ని వివరించారు.విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలు పట్టుకొమ్మలన్న విషయాన్ని గుర్తించి ప్రతి తల్లి ,తండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శారదవేణి,మేరీ హిమబిందు ,అంగన్వాడీ టీచర్లు సుజాత,శైలజ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 15,79,996 మంది ఓటర్లు ఉన్నారు

### రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లనునియమించుకోవాలి

### కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు, ఏప్రిల్ 29 మనం న్యూస్:** జిల్లాలో 15,79,996 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలోజిల్లాలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా బోగస్, మరణించిన వారిని జాబితా నుండి తొలగించి పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించ వచ్చునని తెలిపారు. జిల్లాలో 1776 పోలింగ్ స్టేషన్ ల పరిధిలో బి ఎల్ ఓ లకు ఈ ప్రక్రియ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం దశలవారీగా నిర్వహించుచున్నామని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ బిఎల్ఏ ద్వారా పరిశీలించ వచ్చునని తెలిపారు. దీనితో పాటు రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ దృష్టికి వచ్చిన బోగస్, మరణించిన వారి వివరాలను బిఎల్ఓ లకు తెలిపి ఓటరు జాబితా నుండి తొలగించే కార్యక్రమానికి సహకరించాలని కోరారు. సంబంధిత బిఎల్వోలు 80% మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు ఈ తేదీ నాటికి జిల్లాలో 7 నియోజకవర్గంలో కలిపి 15,79,996 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 18 సం.ల వయసు పూర్తి చేసి నూతనంగా ఓటరు గా నమోదు చేసే ప్రక్రియ సంతృప్తికరంగా కొనసాగుతున్న దన్నారు. జిల్లాలో 7 రోజుల కంటే ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఫార్మ్లు చాలా తక్కువగా ఉన్నాయని,



రోజూ6 వచ్చే కొత్త దరఖాస్తులను అదే రోజున ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లాగిన్‌కు పంపిస్తున్నట్లు వెల్లడించారు. నగరి: 39 ఫార్మ్లు పెండింగ్‌లో ఉన్నాయి. కొత్త సిబ్బంది నియామకానికి అనుమతి కోరుతూ సిఇఓ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపించారు. అనుమతి వచ్చిన వెంటనే పరిష్కరిస్తారు. చిత్తూరు: కేవలం 32 ఫార్మ్లు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి.అధికారులు ప్రతిరోజూ పరిస్థితిని సమీక్షిస్తూ రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉన్నామని తెలిపారు. ఓటర్ల జాబితాలో అనవసర తొలగింపులు జరగకుండా చూడడం, మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం ప్రధాన ఉద్దేశ్యంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులుగా టి.డి.పినుంచి సురేంద్ర కుమార్, బి.జె.పి నుంచి అట్లూరి శ్రీనివాసులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచిఉదయం కుమార్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి పరదేశి,సి.పి.యం నుంచిగంగరాజు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రాజేంద్ర, అలాగే ఎన్నికల విభాగ సిబ్బంది మనోజ్ కుమార్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు. రాజకీయ పార్టీ ఇన్చార్జిలు మరియు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా ఆర్థిక వృద్ధి మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష సమావేశం

### : జాయింట్ కలెక్టర్ గోవింద రావు

**తిరుపతి, ఏప్రిల్ 29 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న ఆర్థిక వృద్ధి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా తిరుపతి జిల్లాకు సంబంధించిన అభివృద్ధి అవకాశాలు, పారిశ్రామిక ప్రాధాన్యత రంగాలపై డి ఆర్ ఓ నరసింహులు తో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలు నందు జరిగిన ఈ సమావేశంలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... రాయలసీమ ప్రాంత అభివృద్ధిలో తిరుపతి జిల్లాను ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఆధునిక తయారీ రంగాల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణపై సమీక్షించారు. తిరుపతిలో ఎలక్ట్రానిక్ అసెంబ్లీ యూనిట్లు, అనుబంధ పరిశ్రమలు, నూతన పెట్టుబడుల ఆకర్షణకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి అనుగుణంగా భూముల లభ్యత, విద్యుత్, నీటి సరఫరా, రహదారులు, రవాణా సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.అలాగే తిరుపతి జిల్లాలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, తయారీ రంగాలకు అనుకూల వాతావరణం కల్పించి, దేశీయ మరియు విదేశీ పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ నరసింహులు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చంద్ర శేఖర్, ఏడీ



సర్వే అరున్ కుమార్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ చంద్రశేఖర్ రావు,ఏపీ ట్రాన్స్కో ఈ ఈ శ్రీనివాసన్, ఇరిగేషన్ ఎస్ ఈ రాధాకృష్ణ మూర్తి, ఏపీఐఐసీ ప్రతినిధులు, జిల్లా ఐ టీ మేనేజర్ రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర టిడిపి కార్యదర్శిగా ప్రమాణస్వీకారం చేసిన అన్నా అనితాయాదవ్




**తిరుపతి, ఏప్రిల్ 29:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా అన్న అనిత యాదవ్ ప్రమాణస్వీకారం చేశారు. బుధవారం నాడు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. టిడిపి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముందుగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి నివాళు లర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ సమక్షంలో నూతన కమిటీ సభ్యులతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా అన్న అనితా యాదవ్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం,అభివృద్ధి, పరిపూర్ణమైన రాజనీతి దర్శకుడు అంటే చంద్రబాబునాయుడుఅని అలాంటి నాయకుడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం ప్రజల అదృష్టమన్నారు. ఇక ఎన్నికల ముందు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో శ్రమలను అదికమించిన యువగళం రథసారధి రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పాదయాత్రల సందర్బంగా రాష్ట్ర ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పైన గత పాలకులు రాష్ట్ర అభివృద్ధిని ఎలా విధులు చేశారు, ఎలా అవినీతి కుంభకోణాలులకు పాల్పడ్డారు అన్న అంశంపై పరిపూర్ణమైన అవగాహన పొందిన యువనేతగా ముందుకు సాగుతున్నారు అని ఆన్నారు.అలాంటి నాయకుల సారధ్యంలో కార్యదర్శిగా పార్టీలో ఉండడం ఒక గొప్ప అవకాశం గా భావిస్తున్నాను అని అన్న అనితా యాదవ్అన్నారు. ఏదేమైనా ఆంధ్ర ప్రజల బంగారు భవిష్యత్తు కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని ఆమె అన్నారు.

# నాదెండ్ల మనోహర్ నుపరామర్శించిన పూతలపట్టు జనసేన నాయకులు -!



**పూతలపట్టు ఏప్రిల్ 29 మనం న్యూస్ :** పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ని హైదరాబాదులోని బుధవారంవారి స్వగృహంలో కలిసి, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయనాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి పూతలపట్టు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు నివాళులర్పించారు మంత్రిమనోహర్ నుపరామర్శించడం జరిగిందని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పిఏ శివయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రఘురాం చౌదరి ,ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య, చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు పూల ప్రభాకర్ ,యాదమరి మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు కుమార్, కాణిపాకం మాజీ బోర్డు చైర్మన్ లతా రాజ్ కుమార్, తవణంపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు మోహన్ బాబు, రమేష్, తరుణ్ కొండేటి తదితరులు పాల్గొనడం జరిగింది.

# వేసవి విజ్ఞాన శిబిరాన్ని తనిఖీ చేసిన గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి ఎస్ ఎస్ శర్మ





**పూతలపట్టు ఏప్రిల్ 29 మనం న్యూస్** :పూతలపట్టు శాఖ గ్రంథాలయ లో జరుగుతున్న సమ్మర్ క్యాంపు వ్యాసరి విజ్ఞాన శిబిరాన్ని బుధవారం గ్రంధాలయ సంస్థ కార్యదర్శి శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు బుధవారం ఉదయం 10:30 గంటలకు కార్య దర్శి విజ్ఞాన శిబిరాన్ని సందర్శించారు. 38 మంది హాజరైనారు. విద్యార్థులను కొన్ని ప్రశ్నలు వేసి మీకు సమ్మర్ క్యాంపు ఏ విధంగా ఉపయోగ పడుతుందని విషయాన్ని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మాకు మొట్టమొదటి క్లాసు ధ్యానం, యోగ,ఇంగ్లీష్ గ్రామర్, పద్యాలు,పుస్తక పఠనం,,,రాయడం హ్యాండ్ రైటింగ్ నేర్పించారు అన్నారు. రిసోర్స్ పర్సన్ గా హేమంత్, లక్ష్మి, దండాల అధికారి రవీంద్రబాబు క్లాసులు తీసుకున్నాను హ్యాండ్ రైటింగ్ బాగా రాసిన పిల్లలను ఆయన అభినందించారు

# శేషాచల అడవుల గుండా ప్రవహించే వర్షపు నీటిని సంరక్షించడంతో భూ గర్భ జల మట్టం పెంపు



## జలధార జల హారతి కార్యక్రమం కింద నీటి కుంటల నిర్మాణం

## వ్యవసాయ ఉద్యాన పంటల పంటల సాగుకు ఊతం

**తిరుపతి, ఏప్రిల్ 29మనం న్యూస్:** తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం, కరకంబాడి గ్రామ పంచాయతీ దొడ్లమిట్ట గ్రామంలో జలధార జలహారతి కార్యక్రమం కింద నీటి సంరక్షణ కుంటల నిర్మాణాలు వారం రోజులుగా జరుగుతోంది. ఈ కార్యక్రమం కింద రేణిగుంట మండలంలో సుమారు రూ.2.27 కోట్లతో 30 పనులు గుర్తించగా ప్రస్తుతం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ 15 పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఇందులో 16 నీటి సంరక్షక కుంటలు, 13 చేపల కుంటలు, మెలికలు తిరిగిన కందకం నిర్మాణ పనులు మంజూరయ్యాయి.

**వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాల పెంపు**

దొడ్లమిట్ట గ్రామంలో జలధార జలహారతి కార్యక్రమం కింద 30 × 30 వెడల్పు, 2 మీటర్ల లోతు గల నీటి సంరక్షణ కుంట నిర్మాణం జరుగుతోంది. గ్రామం లోని ఉపాధి వేతనదారులతో స్థానికంగా పనులు చేపట్టడం జరిగినది. ఈ పనుల ద్వారా దొడ్లమిట్ట, గొల్లపల్లె, బిసి కాలనీ గ్రామాలలోని బావులు, బోరు బావులు రీఛార్జ్ అవుతాయి. తద్వారా వరి, మామిడి, వేరుశెనగ పంటల తో పాటు మల్లె, రోజా, తులసి వంటి ఉద్యాన పంటలు సాగు చేసి రైతులకు ఆర్థికంగా దోహదపడుతోంది.

**జలధార జలహారతి పనుల వల్ల మా బోర్లు నీటితో నిండాయి, సాగు నీటికి ఇబ్బంది లేదు: త్యాగరాజు**

దొడ్లమిట్ట గ్రామానికి చెందిన త్యాగరాజు మాట్లాడుతూ తమ గ్రామస్తులు జలధార జలహారతి కార్యక్రమం కింద నీటి సంరక్షణ కుంటల పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. శేషాచల అడవులలో పడే వర్షపు నీరు ఈ గ్రామం లోని వంకల ద్వారా మల్లెమడుగు ప్రాజెక్టుకు చేరుకుంటుందన్నారు. నీటి సంరక్షణ కుంటలను తవ్వి ఈ నీటిని నిల్వ చేసుకుంటున్నామని, ఈ నీరు భూమిలోకి ఇంకడం వలన చుట్టు పక్కల ప్రాంతాలలోని బోరు బావులలో నీరు పుష్కలంగా పెరుగుతుందన్నారు. ఈ పనులు తాము చేయడం వలన ఈ ప్రాంతం లోని ప్రజలకు, రైతులకు తాగునీటి తో పాటు సాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. గతంలో 100 రోజులు ఉన్న





ఉపాధి హామీ పనులు నేడు 125 రోజులకు ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ పనుల వలన ఉపాధి కోసం వలసలు వెళ్ళకుండా మా గ్రామం లోనే పనులు దొరకడం తో పాటు రోజుకు రూ.305/- లు వేతనంగా పొందడం మాకెంతో సంతోషాన్నిచ్చిందన్నారు.

**స్వగ్రామంలోనే ఉపాధి దొరకడం వల్ల పిల్లలను చదివించుకుంటూ కుటుంబాన్ని చూసుకుంటున్నాం: అరుణ**

అదే గ్రామానికి చెందిన అరుణ మాట్లాడుతూ నీటి సంరక్షణ కుంటల పనులు చేయడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం తో పాటు వ్యవసాయానికి కూడా నీరు అందుతోందన్నారు. ఈ నీటి పై ఆధారపడి వరి, మామిడి, వేరుశెనగ లాంటి పంటలు పండిస్తున్నామన్నారు. మా గ్రామం లోనే ఉపాధి దొరకడం తో వలస వెళ్ళే పని లేదని, ఆదాయం సమకూర్చుకోవడంతో పాటు ఇంటి వద్దనే ఉంటూ తమ పిల్లలను చదివించుకుంటూ కుటుంబ సంరక్షణ చూసుకుంటున్నామన్నారు. ఈ పనుల ద్వారా తమ ఆవులు, మేకలు, గొర్రెలకు దాహార్తి తీరుతోందని, ఈ పథకం ద్వారా తమ లాంటి వారికి ఉపాధి కల్పిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు.

# వెంగమాంబ రచనల ద్వారా మహిళాభ్యుదయం

## ఘనంగా ప్రారంభమైన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ జయంతి ఉత్సవాలు

**తిరుపతి(టిటిడి), ఏప్రిల్ 29,మనం న్యూస్:** శ్రీవారిపై అచంచలమైన భక్తి, ఆధ్యాత్మిక విశ్వాసాలను తన రచనల ద్వారా ప్రతిబింబిస్తూ మహిళాభ్యుదయానికి దారి చూపిన మహాకవయిత్రి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అని శతావధాని శ్రీ ఆముదాల మురళి పేర్కొన్నారు. ఆమె 296వ జయంతి ఉత్సవాలు బుధవారం తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన శ్రీ మురళి "మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ ద్విపద భాగవతం" అనే అంశంపై ప్రసంగించారు. బమ్మెర పోతన శైలిని అనుసరిస్తూనే స్వతంత్ర భావాలతో వెంగమాంబ శ్రీభాగవతాన్ని ద్విపద కావ్యరూపంలో రచించారని తెలిపారు. ఇందులో శ్రీకృష్ణుడి దివ్యరూపాన్ని అత్యంత సుందరంగా చిత్రించారని వివరించారు. అలాగే శతకాలు, యక్షగానాలు, "శ్రీ వేంకటాచల మహత్యం" వంటి గ్రంథాల ద్వారా భక్తి సాహిత్యానికి విశిష్టమైన సేవలందించారని కొనియాడారు. నగరి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల తెలుగు అధ్యాపకులు డా. వరలక్ష్మి "మాతృశ్రీ



తరిగొండ వెంగమాంబ శ్రీవేంకటాచల మహత్యం" అంశంపై మాట్లాడుతూ, సంస్కృతంలో విస్తృతంగా ఉన్న పురాణ విషయాలను వెంగమాంబ సులభమైన భాషలో ఆరు ఆశ్వాసాలలో సమగ్రంగా అందించారని తెలిపారు. ముఖ్యంగా శ్రీవారి కల్యాణ ఘట్టాన్ని భక్తులకు సులభంగా అర్థమయ్యేలా అందించారని పేర్కొన్నారు. టీటీడీ ప్రచురణల విభాగం ఉపసంపాదకులు డా. నరసింహాచార్యులు "మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ సాహిత్య సంవీక్షణం" అంశంపై మాట్లాడుతూ, తెలుగు భక్తి సాహిత్యంలో వెంగమాంబకు విశిష్ట స్థానం ఉందన్నారు. ఆమె రచనల్లో



శ్రీవేంకటేశ్వర స్వామిపై అచంచల భక్తి, ఆధ్యాత్మిక అనుభూతి, తాత్విక దృక్పథం సమన్వయంగా ప్రతిఫలిస్తాయని వివరించారు. "ద్విపద భాగవతం"లో శ్రీకృష్ణ లీలలను ప్రత్యేకంగా ఆవిష్కరించారని, "శ్రీ వేంకటాచల మహత్యం" వంటి కృతుల ద్వారా తిరుమల క్షేత్ర మహిమను విశ్వవ్యాప్తం చేసినట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులచే సంగీత సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి మేడసాని మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల కార్యాలయంలో ఉద్యోగుల నిరసన



**మదనపల్లె, ఏప్రిల్ 29,మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు వాణిజ్య పన్నుల శాఖ అధిపతి బాబు అహ్మద్ వైఖరికి నిరసనగా వాణిజ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల ప్రమోషన్ ల యందు కోర్రీలు వేయడం,అవమాన కరంగా మాట్లాడటం ఒరేయ్,ఏమిరా అనే పదాలు వాడటం, కించపరిచే విధంగా మాట్లాడినందులకు నిరసనగా వాణిజ్య శాఖ చేపట్టిన నిరసనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గురుప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగయ్య గౌడ ఆధ్వర్యంలో మదనపల్లి లోని వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం సముదాయంలో బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో 1.30 గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహించడం వాణిజ్య శాఖ ఉద్యోగులకు అండగా ఉంటామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మీకు న్యాయం జరిగే వరకు మీ వెంటఉంటామని తెలియ జేయడం జరిగినది.ఈ కార్యక్రమంలోపాల్గొన్న జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ షఫీ,రవికుమార్ నాయక్,ఉమాశంకర్, శ్రీనివాసరాజు,సతీష్ కుమార్,శివయ్య, బాలాజీ,గంగాధర్, ఖలీలుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సందర్శించిన మాతృశ్రీ హాస్పిటల్ డాక్టర్ లేఖ్య



**మదనపల్లె, ఏప్రిల్ 29,మనం న్యూస్ :** మదనపల్లి దేవత నగర్ లోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు గత కొన్ని సంవత్సరాలుగా అండగా ఉంటున్నటువంటి మాతృశ్రీ హాస్పిటల్ డాక్టర్ లేఖ్య డాక్టర్ వెంకటేష్ చిన్నారులతో ముచ్చటించి మరియు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులను పరామర్శించి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని, ఇక్కడే ఆశ్రయం పొందుతున్నటువంటి అమ్ములు థైరాయిడ్ వ్యాధితో ఇబ్బంది పడుతుంటే ఆమెకు ఉచితంగా చికిత్సను అందించి థైరాక్సిన్ మాత్రలను అందించారు. అంతేకాకుండా యుక్త వయసులో పిల్లలకు వచ్చే ఎలాంటి హార్మోనల్ ఇంబాలెన్స్ ఉన్న వారికి కూడా ఉచితంగా చికిత్స అందిస్తున్నారు. ఇందులో భాగంగా డాక్టర్ లేఖ్య డాక్టర్ వెంకటేష్ కుమారుడు మార్పురి జియాన్ష జన్మదిన సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారులకు మరియు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పోషక విలువలతో కూడిన అన్నదాన వితరణ చేసి వారి సహాయక సహకారాలు ఎప్పుడూ ఉంటాయని భరోసా కల్పించారు ఈ సందర్భంగా మార్పురి జయాన్ష్ కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ డాక్టర్ లేఖ్యకి హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తుంది మన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ

# నల్లవీర గంగభవానికి కి పట్టు వస్త్రాలు సమర్పణ



**వాల్మీకిపురం, ఏప్రిల్ 29,మనం న్యూస్** : వాల్మీకిపురం పట్టణంలో వెలసిన గ్రామ దేవత శ్రీ నల్లవీర గంగాభవాని జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వాల్మీకిపురం పట్టణం బ్రాహ్మణవీధికి చెందిన ఉపాధ్యాయ దంపతులు సురేష్,అరుణలు గత 20 సంవత్సరాలుగా జాతర సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతున్నది. అందులో భాగంగానే బుధవారం అమ్మవారికి పట్టు వస్త్రాలు ఆలయ ధర్మకర్త రామ్ కుమార్ రెడ్డి మరియు ఆలయ పూజారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మహేంద్ర,పద్మజ, ఈశ్వర ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పనులు తనిఖీ



**సోమల ఏప్రిల్ 29 మనం న్యూస్** : మండల కేంద్రంలో పారిశుధ్యం పనులను డిఎల్ డీఓ లక్ష్మీపతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సోమలను సందర్శించడం జరిగిందని అన్నారు. అనంతరం పంచాయితీ కార్మికులు పనిచేస్తున్న పోలీస్ స్టేషన్ బస్టాండ్ కూడలి ఆర్టీసీ బస్ స్టేషన్ మరియు గాంధీ రోడ్లలో పారిశుధ్యం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతిరోజు సేకరించిన చెత్తను స్థానిక డంపింగ్ యార్డ్ లో చేర్చి తడి పొడిలను వేరు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్ ఈవో పిఆర్డీ లక్ష్మి దేవమ్మ ఏవో జయప్రకాష్ పంచాయతీ కార్యదర్శులు విశ్వమాలని ఆనంద్ జే ఈ రిజ్వానా బిల్ కలెక్టర్ ఫయాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆసుపత్రిలో వర్క్ టు రూల్ పాటిస్తున్న కార్మికులు.

**ఆగిపోయిన ఆపరేషన్లు... మూతబడిన థియేటర్లు**

**60 రోజులుగా ఎర్రటి ఎండలలో దీక్షలు చేస్తున్న కార్మికులు**

**టీటీడీ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో వర్క్ టూ రూల్ ను పాటిస్తున్న కార్మికులు**



**తిరుపతి** : శానిటేషన్ హోదాను తొలగించి వార్డు బాయ్ లుగా గుర్తించాలని గత రెండేళ్లుగా పోరాడుతున్న కార్మికులు. మిగిలిన కార్మికులందరికీ వేతనాలు పెంచి శానిటేషన్ హోదాలో ఉన్న కారణంగా రెండేళ్లుగా వేతనాలు పెంచని యాజమాన్యం. శానిటేషన్ హోదాను తొలగించి వార్డు బాయ్ లుగా గుర్తిస్తామని గతంలో పలుమార్లు ప్రకటించిన యాజమాన్యం. లేబర్ అధికారులతో ఒప్పందాలు చేసుకున్న స్విమ్స్ యాజమాన్యం. ఒప్పందాలు అమలు చేయాలని గత 60 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కార్మికులు. నాలుగు రోజుల్లో సమస్యలు పరిష్కారం చేస్తామని గతంలో ప్రకటించిన టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర 15 రోజులు కావస్తున్నా పట్టించుకోకపోవడంతో తాము శానిటేషన్ మినహా మిగిలిన పనులు చేయమని భీష్మించుకున్న కార్మికులు. థియేటర్లలో ప్రొసీజర్ చేయాల్సిన కార్మికులు ఆ పనులు చేపట్టకపోవడంతో మూతబడిన థియేటర్లు. స్ట్రెచర్లు, వీల్ చైర్లు పట్టే వాళ్లు కూడా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులు. వర్క్ టు రూల్ నుంచి అత్యవసర సేవల విభాగానికి మినహాయింపునిచ్చిన కార్మికులు. కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు... వారికి ఇచ్చిన హామీలను అమలు చేసి రోగుల ఇబ్బందులు తొలగించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి డిమాండ్.కార్మికుల పోరాటానికి సిఐటియు మద్దతు తెలిపారు.

# వందశాతం చెత్త నిర్వహణ పక్కాగా చేపట్టండి.

## కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వెయ్యొద్దండి:ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.



**తిరుపతి ఏప్రిల్ 29 మనం న్యూస్:** నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్తను వంద శాతం నిర్వహణ చేయాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులకు సూచించారు.బుధవారం ఉదయం నగరంలో పలు ప్రాంతాల్లో అధికా రులతో కమిషనర్ అకస్మిక తనిఖీలు నిర్వహించారు. అలాగే తూకివాకం వద్ద గల ఇంటిగ్రెటెడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను పరిశీలించి ఆయా ప్లాంట్ల నిర్వహణ విధానాన్ని తెలుసుకున్నారు. అన్ని ప్లాంట్ల ద్వారా వందశాతం చెత్త నిర్వహణ పక్కాగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీరు, మురుగునీరు కలుస్తున్నట్లు పిర్యాదులు వస్తున్నాయని, ఇంజినీరింగ్ అధికారులు వారిని గుర్తించి తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజు నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్నారని ఆలా వేయడం వలన ఎక్కడి మురుగునీరు అక్కడ ఆగిపోయి అపరిశుభ్రంగా తయారవుతోందని తెలిపారు. కావున మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇంచార్జి కమీషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. లు మధు, రమణ, రెవిన్యూ అధికారి రవి, ఏసీపీ లు పార్వతి ప్రియ, మూర్తి, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువారెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# ఎమరాల్డ్స్ కాలేజీలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం.

## శక్తి యాప్, టోల్ ఫ్రీ నెంబర్లపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని



**తిరుపతి ఏప్రిల్29 మనం న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు, శక్తి టీమ్ మహిళా పోలీసులు తిరుపతి లోని ఎమరాల్డ్స్ కాలేజీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో మహిలా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ థమీమ్ అహ్మద్ పాల్గొని విద్యార్థులకు పలు ముఖ్యమైన అంశాలపై వివరించారు.ఈ సందర్భంగా టీనేజ్ వయస్సులో ఎదురయ్యే ఆకర్షణలను నియంత్రించకపోతే భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలు, వాటి వల్ల జీవితంపై పడే ప్రభావాల గురించి వివరణ ఇచ్చారు. అలాగే సంబంధిత కేస్ స్టడీస్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోక్సో చట్టం గురించి స్పష్టంగా వివరించి, బాలల రక్షణలో చట్టపరమైన అంశాలను తెలియజేశారు.చదువు ద్వారా వ్యక్తిగత స్థాయిని ఎలా పెంపొందించుకోవాలో, మన ప్రవర్తన ఇతరులకు ఆదర్శంగా ఉండే విధంగా ఎలా ఉండాలో సూచించారు. ఉద్యోగాల కోసం వెతుకుతున్న సమయంలో జరుగుతున్న మోసాల గురించి, ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ వంటి సోషల్ మీడియా వేదికలలో జరుగుతున్న సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అలాగే ఎఐ టెక్నాలజీ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.లోన్ యాప్ల ద్వారా జరుగుతున్న మోసాలు, వివిధ రకాల సైబర్ నేరాలు, చైల్డ్ పోర్నోగ్రఫీ వంటి ప్రమాదకర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శక్తి యాప్ ఉపయోగాలు మరియు మహిళలకు సంబంధించిన ప్రస్తుత సమస్యలపై కూడా వివరించారు.అదేవిధంగా, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన ముఖ్యమైన టోల్ ఫ్రీ నెంబర్లైన మహిళల హెల్ప్లైన్ 181, సైబర్ క్రైమ్ నెంబర్ 1930, పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ 112, ఇతర టోల్ ఫ్రీ నెంబర్లను తెలియజేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు చట్టాలపై, భద్రతపై మరియు సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించే విధానంపై స్పష్టమైన అవగాహన పొందేలా పోలీసులు అవగాహన కల్పించారు.

# యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ సామాజిక బాధ్యత

## ట్రాఫిక్ పోలీసులకు వేసవి కిట్ల పంపిణీ



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 28, మనం న్యూస్** :మండుతున్న ఎండలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు అండగా నిలుస్తూ యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ సంస్థ సేవా కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులకు హ్యాట్లు, సన్ గ్లాసెస్, నోస్ మాస్కులను పంపిణీ చేసింది.ఈ కార్యక్రమం వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ కుమార్, టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ట్రాఫిక్ ఎస్ఐ గోవిందు సమక్షంలో జరిగింది.సి.ఐ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ, తీవ్ర ఎండలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సేవా కార్యక్రమం నిర్వహించిన యస్ సంస్థను ఆయన అభినందించారు.యస్ అధ్యక్షుడు హేమకుమార్ మాట్లాడుతూ, సమాజ సంక్షేమం కోసం సంస్థ కట్టుబడి ఉందని, భవిష్యత్తులో కూడా ఫ్రంట్లైన్ సిబ్బందికి ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్ సభ్యులు సాయి కిరణ్, నారాయణ, సురేష్, అంజయ్య, ప్రిన్సిపాల్ లలిత మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ,ఎన్నికలఅధికారి సుమిత్ కుమార్



**చిత్తూరు ఏప్రిల్29 మనం న్యూస్:** జిల్లాకు సంబంధించిన ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ ,ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం చిత్తూరు కలెక్టరేట్లో ఉన్న ఈవీఎం గోడౌన్ను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీ భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా గోడౌన్లో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్ యంత్రాలు, భద్రతా ప్రమాణాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. గోడౌన్ వద్ద 24ఐ7 నిఘా నిరంతరం కొనసాగాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులుగా బహుజన సమాజ పార్టీ- బి లోకనాథంటి.డి.పి నాయకులు సురేంద్ర కుమార్,బి.జె.పి నాయకులు అట్లూరి శ్రీనివాసులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదయం కుమార్ రెడ్డి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నాయకులు పరదేశి, సి.పి.యం నాయకులు గంగరాజు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రాజేంద్ర, అలాగే ఎన్నికల విభాగ సిబ్బంది మనోజ్ కుమార్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# తవణంపల్లి మండలంలో పరుగులు పెడుతున్న
# జలధార జలహారతి నీటి సంరక్షణ పనులు

**ఉపాధి హామీతో... నీటి వనరుల వృద్ధి**

**శ్రామికుల జీవన(ఉ)పాధికి... ఉతమిస్తున్న భృతి**

**చిత్తూరు ఏప్రిల్ 29 మనం న్యూస్:** వర్షపు నీటిని వృధా కాకుండా నిల్వ చేసి, గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి భద్రతను పెంపొందించాలని మహోన్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలధార జలహారతి 100 రోజుల కార్యాచరణ పథకం చిత్తూరు జిల్లాకు జీవం పోస్తోంది. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు.. డ్వామా, ఇరిగేషన్ శాఖల సమన్వయంతో చేపట్టిన పూడికతీత పనులు, కాలువల పునరుద్ధరణ, చెరువుల శుభ్రత తదితర నీటి ప్రవాహ మార్గాల పునరుద్ధరణతో ప్రతి చెరువుకు నీరు చేరేలా చేపట్టిన కార్యక్రమాలు నీటి వనరులకు జీవం పోస్తున్నాయి. ఈ పనుల వల్ల సాగునీటి లభ్యత పెరిగి రైతుల జీవనోపాధికి కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. విస్తృత స్థాయిలో నీటి సంరక్షణ పనులు 100 రోజుల ప్రణాళికలో చెరువులు, ఫీడర్ కాలువల పునరుద్ధరణ పనులు వేగవంతం. తవణంపల్లి మండలం, టీ .పుత్తూరు మండలంలో జరుగుతున్న పనులను.జిల్లా జల వనరుల శాఖ పీడీ రవికుమార్ పరిశీలించారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జలధారజలహారతి పథకానికి శ్రీకారం చుట్టిందని జిల్లా జల వనరుల శాఖ పీడీ రవికుమార్ తెలిపారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చెరువులు, సప్లై ఛానళ్లు (ఫీడర్ కాలువలు) పునరుద్ధరణ పనులను ఉపాధి హామీ పథకం నిధులతో కూలీల ఆధ్వర్యంలో చేపట్టి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సప్లై ఛానళ్ల పునరుద్ధరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. తొలి విడతగా 1,024 పనుల నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారని వెల్లడించారు. ప్రస్తుతం చెరువుల్లో పూడిక తొలగింపు, సప్లై ఛానళ్లలో పెరిగిన మొక్కల తొలగింపుకు అనుకూల సమయమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 6 నుంచి ప్రారంభమైన జలధారజలహారతి కార్యక్రమం 100 రోజుల పాటు కొనసాగుతుందని, జూలై 14 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, సభ్యులు, గ్రామ ప్రజలు సమిష్టిగా పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. గత వర్షాకాలంలో పూర్తిగా నిండని చెరువులను గుర్తించి, వాటికి నీరు చేరకపోవడానికి గల కారణాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. నీటి వనరుల నుంచి



చెరువుల వరకు ఉన్న ఫీడర్ కాలువల్లో అడ్డంకులను తొలగించడం, చెరువుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించడం, చెరువు బండలను మరమ్మతు చేయడం, అదనపు నీరు వృథా కాకుండా మరో చెరువుకు మళ్లించే చర్యలు చేపడుతున్నామని వివరించారు.

గతంలో 50 శాతం కంటే తక్కువగా నిండిన చెరువులను గుర్తించి, ఉపాధి హామీ సిబ్బంది, ఇరిగేషన్ ఇంజినీర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సంయుక్తంగా పరిశీలించి సమస్యలను గుర్తిస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 1,500 చెరువులను పరిశీలించి, సమస్యలను విశ్లేషించగా, దాదాపు 600 పనులు ఇప్పటికే ప్రారంభించినట్లు వెల్లడించారు. ఉపాధి హామీ నిధులతో సాధ్యంకాని పనులను జిల్లా కలెక్టర్ నిధులతో చేపడుతున్నామని తెలిపారు. చెరువుల పునరుద్ధరణ, ఫీడర్ కాలువల మరమ్మతులు, వ్యవసాయానికి నీటి సరఫరా మెరుగుదల ద్వారా నీటి భద్రతను పెంచడంతో పాటు భూగర్భ జలాల మట్టాన్ని పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు. అదేవిధంగా స్టాగర్డ్ ట్రెంచ్‌లు, సీసీటీ పనులు, మొక్కల పెంపకం కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని తెలిపారు. వర్షపు నీరు భూమిలో ఇంకి, చెరువుల్లో నిల్వ ఉండి వ్యవసాయానికి ఉపయోగపడేలా చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ఈ 100 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ సమిష్టిగా కృషి చేస్తున్నారని రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా టీ.పుత్తూరు చెరువుకు సంబంధించిన ఫీడర్ కాలువ పనులను అధికారులతో కలిసి పరిశీలించి, కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, రైతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై పనుల వేగవంతానికి సహకరించాలని ఆయన కోరారు.





**ఉపాధి ఆదాయం కల్పిస్తున్న – జలధార పనులు**

టి .పుత్తూరు గ్రామానికి చెందిన వెంకటరమణ మాట్లాడుతూ.. ఉపాధి హామీ క్రింద చేపడుతున్న జలధార జలహారతి పనులు మాకెంతో ఉపయోగపడుతున్నాయి. ఈ పనుల ద్వారా ఆదాయం కలుగుతోంది. ఈ ప్రాంతం మరియు కొండల్లో పడిన వర్షపు నీరు వృధా కాకుండా చేసేందుకు ఈ కాలువ పని చేయడం ద్వారా నీటిని చెరువులోకి వెళ్లేలా చేయడం ద్వారా చేపట్టే పనులు మాకెంతో ఉపయోగపడటమే కాకుండా మాకు జీవన భృతిని కూడా అందిస్తోంది. అలాగే మా పైర్లు పండడానికి మరియు మాకు సాగు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉంటాయి. జలధార కార్యక్రమాన్ని చేపట్టిన ప్రభుత్వానికి, కలెక్టర్ కు మా కృతజ్ఞతలు.

టీ .పుత్తూరు గ్రామానికి చెందిన వరలక్ష్మి మాట్లాడుతూ గతంలో 100 రోజులు ఉన్న ఉపాధి హామీ పనులు నేడు 125 రోజులకు ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ పనుల వలన ఉపాధి కోసం వలసలు వెళ్ళకుండా మా గ్రామం లోనే పనులు దొరకడం తో పాటు రోజుకు రూ.305/- లు వేతనంగా పొందడం మాకెంతో సంతోషాన్నిచ్చిందన్నారు.

## మంత్రి నారా లోకేష్ కు... లీగల్ సెల్ అధికార ప్రతినిధి దేరంగుల ముత్యాలు అభినందనలు

**- టిడిపి పూర్వ వైభవానికి వన్నె తెచ్చే సమర్థవంతమైన నాయకుడని నారా పై ప్రశంసలు**




**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 29 మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి నారా లోకేష్ కు చిత్తూరు పార్లమెంట్ లీగల్ సెల్ అధికార ప్రతినిధి దేరంగుల ముత్యాలు తమ అభినందనలు తెలియజేశారు. బుధవారం చిన్నగొట్టిగల్లు స్థానిక విలేకరుల సమావేశంలో చిత్తూరు పార్లమెంట్ లీగల్ సెల్ అధికార ప్రతినిధి దేరంగుల ముత్యాలు మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మ గౌరవం కోసం ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల వారికి కొండంత అండనిచ్చిందని అన్నారు. పార్టీ ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్ , తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి వన్నె తెచ్చే సమర్థవంతమైన నాయకుడని ప్రశంసించారు. గతంలో ప్రతిపక్షం లో ఉన్న తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర, నేడు ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా నిచ్చి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. నారా లోకేష్ చేపట్టిన మంత్రిత్వ శాఖలతో విద్య,ఐటీ రంగాలు నూతన ఒరవడు లను సృష్టించిందన్నారు.యువతకు ఉద్యోగ భద్రతతో పాటు ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో ఆదర్శప్రాయమైందన్నారు. పసుపు దళపతిగా మంత్రి నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలంటూ కోరారు.

## గ్రామాలలో త్రాగునీటి సమస్యలు రాకుండా చర్యలు చేపడతాం

**ఎంపీడీవో ఏపీఆర్ కుమార్**



**శాంతిపురం మండలం ఏప్రిల్ 29 మనం న్యూస్ :** శాంతీపురం మండలములోని 64 పెద్దూరు గ్రామ పంచాయతీలోని గెశికపల్లె గ్రామంలో చోటు చేసుకున్న త్రాగునిటి సమస్యకు కొత్త బోరు వేయడం ద్వారా సమస్య పరిష్కారమైనట్లు ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ తెలిపారు. గ్రామ స్థాయిలో త్రాగునిటి సమస్యలు, పారిశుధ్యం, ఫించనులు తదితర విషయములపై ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం కర్లగట్ట, వెంకటాపురం, గెశికపల్లె జోగిండ్లు గ్రామాలలో ఎంపీడీఓ పర్యటించారు.ఈ సందర్భముగా జోగిండ్లు గ్రామస్తులు మాట్లాడుతూ మాకు ప్రత్యేకముగా సింటెక్స్ ట్యాంకును మంజూరు చేయవలసినదిగా ఎంపీడీఓ ను కోరారు. సదరు గ్రామములో గత రెండు రోజులుగా త్రాగు నిటి సమస్య వున్నదని, కొత్త బోరు వేయడం ద్వారా సమస్య పరిష్కారమైనట్లు ఎంపీడీఓ తెలిపారు. తదుపరి వెంకటాపురం, కర్లగట్ట గ్రామాల ప్రజలతో సమావేశమై చర్చించారు. దృష్టికి వచ్చిన త్రాగు నిటి సమస్యలను పరిష్కరించారు. సదరు గ్రామస్తులు మాట్లాడుతూ మాకు పైపులైను మంజూరు చేయవలసినదిగా కోరాగా. అంచనాలను తయారు చేసి ఇవ్వాలని స్థానిక అధికారులను అదేశించారు. ఉపాధిహామి పనుల నందు పారదర్శకంగా వ్యవహరించాలని గ్రామస్తులకు తెలిపారు. త్రాగునీటి సమస్యల పరిష్కారానికి సాధ్యమైనంత వరకు 24 గం,,ల లోపు పరిష్కరిస్తామని,ఏదైనా గ్రామ స్థాయిలో పరిష్కారము కాని సమస్యలను నా దృష్టికి తేవాలని కోరారు.ఈ కార్యక్రమములో డి వై ఎంపీడీఓ రవినాయక్, పంచాయతీ అబివృద్ధి అధికారులు అశ్వత్ నారాయణ,స్వాతి, స్థానిక ప్రజా ప్రతినిధులు గిరిధర్, చంద్ర రుద్రప్ప,పలువురు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నిషేధిద్దాం... పరిసరాల పరిశుభ్రతను పాటిద్దాం...!

**ఎంపీడీవో గిడ్డయ్య**




**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 29 మనం న్యూస్ :** ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం పరిసరాల పరిశుభ్రతను పాటిద్దాం అని ఎంపీడీవో గిడ్డయ్య తెలిపారు. బుధవారం చిన్నగొట్టిగల్లులో ఎంపీడీవో గిడ్డయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గిడ్డయ్య మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుంది అన్నారు. కాలుష్య నివారణకు తప్పనిసరిగా చెట్లను నాటాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరమన్నారు. ప్లాస్టిక్ చెత్త చెదారాలు వంటి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ మాట్లాడుతూ పరిసరాల పరిశు భ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించినప్పుడే వ్యాధులకు దూరంగా ఉంటామని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ కార్మికుల సమిష్టి కృషితో పారిశుధ్య పనులను చేపట్టాలని కోరారు. మురికినీటి కాలవల పరిశుభ్రత, తాగునీటి పైపులైన్ల లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,పంచాయితీ కార్యదర్శులు గిరిబాబు , జమీర్ , ముకేశ్ , హరీష్ , వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తలకోన భక్తులకు అన్న ప్రసాదం మహా పుణ్య ఫలం ..!

**దాత నర్సింహా నాయక్**

**- 20 బియ్యం బస్తాలు వితరణ చేసిన వైనం**




**చిన్నగొట్టిగల్లు( ఎర్రావారి పాలెం) ఏప్రిల్ 29 మనం న్యూస్:** తలకోన పుణ్యక్షేత్రానికి తరలివచ్చే యావన్మంది భక్తాదులకు అన్న ప్రసాదం చేయడం మహా పుణ్యఫలమని సుండుపల్లి మండలం,కుప్ప గుంటపల్లి కి చెందిన నరసింహా నాయక్ ఆయన ధర్మపత్ని నీలావతి లు అన్నారు. బుధవారం సతీ సమ్మేతం గా నర్సింహా నాయక్ నీలావతి లు తలకోన పుణ్యక్షేత్రంలో ఉన్న శ్రీ వలసా రెడ్డి సిద్ధరామిరెడ్డి నిత్య అన్న ప్రసాద సత్రానికి 20 బియ్యం బస్తాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా నరసింహా నాయక్, నీలావతి మాట్లాడుతూ తలకోన పుణ్యక్షేత్రం భక్తుల కోరికలను తీర్చే కొంగుబంగారం అన్నారు. తలకోన కు వచ్చే భక్తులు భక్తి శ్రద్ధలతో స్నానం ఆచరించి శ్రీ సిద్దేశ్వర స్వామిని దర్శించడం వల్ల తమ జీవితాలల్లో గొప్ప ఆశీర్వాదాలు పొందుకుంటారని తద్వారానే తమ కుమారులు అయిన సురేష్ నాయక్ (డాక్టర్ ) కిషోర్ నాయక్ (డిఎస్పి)లు స్వామి కృపతో ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ఆకలిగా ఉన్న భక్తులకు స్వామివారు అన్నదానంలోనే సాక్షాత్కరిస్తారని, సిద్దేశ్వర స్వామి సన్నిధిలో అన్నదాన ప్రసాదం చేయడం మహా గొప్ప పుణ్యఫలమని అన్నారు. అనంతరం అన్నదాన సత్రం ఇన్చార్జి కుప్పిరెడ్డి సిద్ధారెడ్డికి 20 బియ్యం బస్తాలను అందజేశారు. వీరికి ఆలయ కమిటీ చైర్మన్ సోమనాథ్ రెడ్డి,ఆలయ కార్యనిర్వహణ అధికారి రవీంద్ర రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ కావమ్మ మారయ్య దేవస్థానం ప్రథమ వార్షికోత్సవ ఆహ్వానం అందజేత



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 29,మనం న్యూస్:** శ్రీకాళహస్తి బహదూర్‌పేట కుందేటివారి వీధిలోనున్న శ్రీ శ్రీ శ్రీ కావమ్మ మారయ్య దేవస్థానం ప్రథమ వార్షికోత్సవం మరియు శ్రీ కావమ్మ దేవత ఆనంద అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమానికి ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ వ్యవస్థాపకుడు, ఆలయ ధర్మకర్త ఆర్ బాలకృష్ణ స్వామి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలమంగళం శివతో పాటు దర్శన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సహాయకుల నియామకానికి ఆర్డీవో ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు




**శ్రీకాళహస్తి రూరల్, ఏప్రిల్ 29,మనం న్యూస్ :** శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టులైన శ్రీకాళహస్తి, రేణిగుంట, వెంకటగిరి, పిచ్చాటూరు కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆర్డీవో భాను ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపిక ప్రక్రియకు రేణిగుంట నుంచి 31 మంది, శ్రీకాళహస్తి నుంచి 41 మంది, వెంకటగిరి నుంచి 55 మంది, మరియు పిచ్చాటూరు నుంచి 56 మంది మహిళా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో గారు మరియు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత భాయ్ గారు మాట్లాడుతూ, ఎంపికైన అభ్యర్థుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మృదులవాణి, నోడల్ ఆఫీసర్ వాసంతి, సీడీపీఓలు శాంతి దుర్గ, శంషాద్ బేగం, సౌభాగ్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో పేదల బ్రతుకులు లాక్కొని కడుపు కొట్టకండి

**మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆగ్రహం**



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 29,మనం న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఉన్న పురపాలక కాంప్లెక్స్‌లో ఎన్నో ఏళ్లుగా అద్దెలు చెల్లిస్తూ జీవనం సాగిస్తున్న పేదలను, ముందస్తు నోటీసులు లేకుండా ఖాళీ చేయించడాన్ని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన కాంప్లెక్స్‌ను పరిశీలించి బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరోనా కష్టకాలంలో కూడా పేదలు మున్సిపాలిటీకి క్రమంగా అద్దెలు చెల్లించారని గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్నఫలంగా వారిని రోడ్డున పడేయడం సమంజసం కాదన్నారు. మున్సిపల్ కాంప్లెక్స్‌లో వ్యాపారం చేసుకుంటున్న పేదలకు 33 శాతం అద్దె పెంచి వెంటనే రెన్యువల్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గత ప్రభుత్వంలో రాజకీయాలకు తావులేకుండా, అడిగిన వారికి అండగా నిలిచామని, కానీ నేడు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి పేదల కడుపు కొడుతున్నారని విమర్శించారు. అధికారులు సానుకూలంగా స్పందించి పేదలకు సాయం చేయాలని, లేనిపక్షంలో బాధితులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని హెచ్చరించారు.దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే పేరు చెప్పి 24 మంది పేదల షాపులకు తాళాలు వేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఏదైనా బకాయిలు ఉంటే కట్టించుకోవాలి తప్ప, రాజకీయ నాయకులను కలిస్తేనే షాపులు ఇస్తామని చెప్పడం దుర్మార్గమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పగడాల రాజు, చిందేపల్లి మధుసూదన్ రెడ్డి, పఠాన్ ఫరీద్, శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్, వల్లం గోపి, టైలర్ శ్రీను, ఆరిఫ్, చింతా రాజేంద్ర, జీవీకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో పసికందు మృతదేహం





**రామసముద్రం, ఏప్రెల్ 29 మనం న్యూస్ :** ఆడబిడ్డ భరమో కన్నతల్లి పాపమో తెలియదు కానీ పంటపొలాల్లో కనిపించిన ఓ పసికందు మృతదేహం కసాయి హృదయాలకు అద్దం పడుతోంది. రామసముద్రం మండలం నారిగాని పల్లె పంచాయతి ఎలకపల్లె సమీపంలోని పంట పొలాల్లో రోజులు కూడా నిండని ఓ ఆడ పసిపాప మృతదేహం కనిపించింది. ఉదయ్యాన్నే వ్యవసాయ పనుల నిమిత్తం పొలంలోకి వెళ్లిన ఓ మహిళకు మృత పసికందు కనిపించడంతో భయంతో పరుగులు తీసి భర్త సురేంద్ర కు విషయం తెలిపింది. వెంటనే సురేంద్ర ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశాడు .రామసముద్రం తహసీల్దార్ మహమ్మద్ అజరుద్దున్, ఎస్సై హృషి కేశవరెడ్డి సిబ్బదితో సంఘటన స్థలానికి చేరుకొని,పసిపాప శవాన్ని పరిశీలించారు.అనంతరం శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్సై హృషికేస్ రెడ్డి తెలిపారు.

## మురుగుపారేదెల కాలువ శుభ్రం చేయరా?



**పీలేరు ఏప్రిల్ 29 మనం న్యూస్** పీలేరు శివారు ప్రాంతమైన శ్రీనాథపురం కాలనీలో ప్రధాన రోడ్డు కానుకనున్న కాలువ మురుగునీరు ప్రవహించక నీళ్ల నిలిచిపోయి దోమలకు అవసాలయ్యాయని స్థానిక కాల్వ పక్కన నివాసమున్న జయమ్మ బుధవారం సాయంత్రం మనం న్యూస్ కు తెలిపారు. ఈవో కి ఫిర్యాదు చేస్తే ఇంటి పన్ను కట్టండి కాలువల శుభ్రత నాకు సంబంధం లేదు అన్నట్లు మాట్లాడారని వాపోయింది ఏది ఏమైనా మురుగునీటి కాలువ ప్రవాహం ఉంటేనే దోమలకు ఆవాసం లేకుండా ఉంటుందని రోగాల బారిన పడకుండా ఉంటారని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఏర్పేడు మండలంలో తాగునీటి శుద్ధి కేంద్రాల ప్రారంభం



**ఏర్పేడు, ఏప్రిల్ 28, మనం న్యూస్:** తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని గుండ్లకండ్రిగ మరియు రావిళ్లవారి కండ్రిగ పంచాయతీలలో శుద్ధమైన తాగునీరు అందించేందుకు తాగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కేంద్రాలు ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేయబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల ఋషితమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో పేరం నాగరాజ నాయుడు, బాబు నాయుడు, నైనూరు పున్నారావు, బత్తల గిరి నాయుడు, గాలి కృష్ణవేణి, పూల హేమషి, గణేష్ నాయుడు, చలపతి నాయుడు, కిశోర్ నాయుడు, శ్రీధర్ నాయుడు, నాదముని నాయుడు, బుల్లయ్య, గిరి నాయుడు, విజయ భాస్కర్ నాయుడు, పి. కుప్పయ్య, బి. సుబ్రమణ్యం, మస్తాన్, కృష్ణప్ప మొదలయార్, సీతాపతి ఆచారి, కేశినేని సుబ్రమణ్యం, కె.కె. రమణ, గుణా యాదవ్, రహతి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా అధికారులు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు మరియు రెండు గ్రామాల గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**మద్యం సేవించి వాహనం నడిపిన 10 మందిపై కేసులు.**

**ట్రాఫిక్ అంతరాయం కలిగించిన 23 మందిపై చర్యలు.**

**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో రూ.1,00,000 జరిమానా.**

**ట్రాఫిక్ ఉల్లంఘనలపై రూ.6,900 జరిమానా.**

**తిరుపతి క్రైమ్, ఏప్రిల్ 29,మనం న్యూస్:**తిరుపతి పట్టణంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించబడినవి. ఈ తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనం నడిపిన 10 మంది వాహనదారులపై కేసులు నమోదు చేయగా, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన 23 మందిపై కూడా చర్యలు తీసుకున్నారు. వాహన తనిఖీలలో పట్టుబడిన నిందితులను 1వ స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు, తిరుపతి ఎదుట హాజరుపరచగా, న్యాయమూర్తి శ్రీమతి ధనలక్ష్మి డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన 10 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.1,00,000 జరిమానా విధించగా, ట్రాఫిక్ అంతరాయం కలిగించిన 23 మందికి ఒక్కొక్కరికి రూ.300 చొప్పున మొత్తం రూ.6,900 జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# సైబర్ మోసాలు, మాదకద్రవ్యాలపై నిరంతర అవగాహన కల్పించాలి..

## పుంగనూరు, చౌడేపల్లి పోలీస్ స్టేషన్లను సందర్శించిన డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి..



**మదనపల్లి/పుంగనూరు/చౌడేపల్లి, ఏప్రిల్ 29,మనం న్యూస్ :** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది అత్యంత గౌరవ మర్యాదలతో ప్రవర్తించాలని, వారి సమస్యలను తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో సత్వర న్యాయం అందించాలని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఆదేశించారు. బుధవారం ఆయన అన్నమయ్య జిల్లా ఎస్పీధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ తో కలిసి పుంగనూరు, చౌడేపల్లి పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ల పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితి, నేర నియంత్రణ చర్యలపై అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్లలోని రికార్డులను పరిశీలించిన ఉన్నతాధికారులు.. పెండింగ్ కేసుల వివరాలను, స్టేషన్ పరిధిలోని నేరాల తీరును ఆరా తీశారు. పుంగనూరు పోలీస్ స్టేషన్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్, లాకప్ గదులు, రైటర్ రూమ్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకోవడంతో పాటు, కార్యాలయ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నేరాలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

**ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి..**

సమాజంలో పెరుగుతున్న నేరాలపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ఇందులో భాగంగా ప్రతివారం మహిళా పోలీసుల సమన్వయంతో పాఠశాలలు, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రధానంగా మాదకద్రవ్యాల నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, మహిళలపై అఘాయిత్యాలు, ఆన్‌లైన్ మోసాలు, వైట్ కాలర్ నేరాలు, సైబర్ క్రైమ్‌పై ప్రజలను చైతన్యపరచాలని ఆదేశించారు. ఆపద సమయంలో మహిళల భద్రత కోసం రూపొందించిన 'శక్తి యాప్' ను ప్రతి ఒక్కరూ తమ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు.

**సీసీ కెమెరాలే కీలకం..**

నేరాల నియంత్రణ, ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాల నిర్వాహకులు, వ్యాపారస్తులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే, అధికారులు, మహిళా పోలీసులు సమన్వయంతో పనిచేసి రాబోయే 'లోక్ అదాలత్'లో అత్యధిక కేసులు రాజీ మార్గంలో పరిష్కారమయ్యేలా చూడాలని, పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ ఈ-చలాన్లను తగ్గించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె డీఎస్పీ శ్రీమతి బి. పావని, పుంగనూరు సీఐ సుబ్బరాయుడు, పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్, పుంగనూరు ఎస్ఐలు అన్సర్ బాషా, రమణ, చౌడేపల్లి ఎస్ఐ చిన్నరెడ్డప్ప తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా కేతారి రాధాకృష్ణ ఎన్నిక

## ఏఐటియుసి రాష్ట్ర 18వ మహాసభలలో తిరుపతి జిల్లాకు సముచిత స్థానం

## తిరుపతి జిల్లా నుండి 15 మంది కౌన్సిల్ సభ్యుల ఎన్నిక



**తిరుపతి, మనం న్యూస్:** ఏఐటీయూసీ రాష్ట్ర 18వ మహాసభలు తిరుపతిలో మూడు రోజులపాటు జరిగాయి మహాసభల చివరి రోజు 191 మంది కౌన్సిల్ సభ్యులను మహాసభ ఎన్నుకోవడం జరిగింది కౌన్సిల్ సభ్యులు 23 మంది ఆఫీస్ బేరర్స్ ను ఎన్నుకోవడం జరిగింది అందులో తిరుపతి జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంగా కే రాధాకృష్ణ మాట్లాడుతూ ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వం నాపై నమ్మకంతో పెద్ద బాధ్యతను అప్పజెప్పిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఏఐటియుసి విస్తరణకు కార్మిక వర్గ సమస్యల పరిష్కారం బలమైన ఏ ఐ టి యు సి నిర్మాణం కోసం పని చేస్తానని ఆయన అన్నారు అలాగే ఈ జిల్లాలో ఏఐటియుసి నుండి 6 మంది కౌన్సిల్ సభ్యులుగా అనుబంధ సంఘాల నుండి మరో 9 మంది నాయకులు కౌన్సిల్ సభ్యులుగా తిరుపతి జిల్లా నుండి మొత్తం 15 మంది కౌన్సిల్ సభ్యులు ఎన్నిక కావడం జరిగిందని తిరుపతి జిల్లాకి సముచిత స్థానం రాష్ట్ర మహాసభ కల్పించిందని అందుకు రాష్ట్ర మహాసభకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాము అని అన్నారు అందుకోసం రాష్ట్ర మహాసభనందు చేసిన తీర్మానాల అమలుకు తిరుపతి జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో అన్ని అనుబంధ సంఘాలలో అమలుకు కృషి చేస్తామని అందుకోసం బలమైన ఏ ఐ టి యు సి నిర్మాణం కార్యకర్తల రాజకీయ చైతన్యం పెంచడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు ఈ జిల్లాలో చేపడతామని ఇంతటి పెద్ద బాధ్యతను నాపై ఉంచిన ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వానికి ప్రజాతంత్ర ఉద్యమ నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

# బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి

## -ఎమ్మెల్యే పులివర్తి నాని



**పాకాల,ఏప్రిల్ 29,మనం న్యూస్ :** బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని చంద్రగిరి శాసన సభ్యులు గౌరవ పులివర్తి నాని అన్నారు.ఆయన బుధవారం పాకాల పట్టణంలో లిబడి పిలుస్తుందిలి కార్యక్రమం ప్రచార రథాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు చాలా ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థికి ఉచితంగా మూడు జతల యూనిఫామ్, బ్యాగ్, టెక్ట్స్ బుక్స్,వర్క్ బుక్స్,షూస్,నోట్ బుక్స్ ,అందిస్తుందని పేర్కొన్నారు. ఇంటరాక్టివ్ ప్యానల్ ధ్యారా విద్యా బోధన జరగతా ఉందని చెప్పారు. బడికి పంపే ప్రతి విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాలో 15 వేల రూపాయలు తల్లికి వందనం కింద జమ చేస్తున్నదని చెప్పారు.ప్రభుత్వ బడుల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని కావున అందరూ ప్రభుత్వ బడుల్లోనే చేర్చాలని అన్నారు.డొక్కా సీతమ్మ పథకం ద్వారా ఉచిత మధ్యాహ్న భోజనం అందిస్తుందని అన్నారు.జిల్లా విద్యా శాఖాధికారి కె.వి.యన్.కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి మన పాఠశాలల్లో చేరే టట్లు చూడాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు చంద్ర శేఖర్ నాయుడు, సురేష్ ,మండల విద్యా శాఖాధికారులు బాబ్జి ,లింగయ్య,సింగిల్ విండో ఛైర్పర్సన్ సావిత్రి ప్రభాకర్ నాయుడు,ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన నరసింహయాదవ్





**తిరుపతి, ఏప్రిల్ 29మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ ప్రమాణస్వీకారం చేశారు. బుధవారం నాడు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. టిడిపి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముందుగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు విగ్రహానికి నివాళులర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ సమక్షంలో నూతన కమిటీ సభ్యులతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నరసింహ యాదవ్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం,అభివృద్ధి, పరిపూర్ణమైన రాజనీతి దర్శకుడు అంటే చంద్రబాబునాయుడుఅని అలాంటి నాయకుడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం ప్రజల అదృష్టమన్నారు. ఇక ఎన్నికల ముందు రాష్ట్రవ్యాప్తంగా యువగళం రథసారధి రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పాదయాత్రల సందర్భంగా రాష్ట్ర ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పైన గత పాలకులు ఎలా అవినీతి కుంభకోణాలులకు పాల్పడ్డారు అన్న అంశంపై పరిపూర్ణమైన అవగాహన పొందిన యువనేతగా ముందుకు సాగుతున్నారు.అని ఆన్నారు.అలాంటి నాయకుల సారధ్యంలో ఉపాధ్యక్షులుగా పార్టీలో ఉండడం ఒక గొప్ప అవకాశం గా భావిస్తున్నాను అని అన్నారు. ఏదేమైనా ఆంధ్ర ప్రజల బంగారు భవిష్యత్తు కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని ఆమె అన్నారు.అనంతరం తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు తదితరులు గొల్ల నరసింహ యాదవ్ ను ఘణంగా సన్మానించారు.

# పది ఫెయిల్ అయ్యామని తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి

## జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**మదనపల్లె, ఏప్రిల్ 29,మనం న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ఉదయం 10వ తరగతి పరీక్ష ఫలితాలు వెలువడనున్నాయి. విజయాలు, అపజయాలు అనేవి మానవ జీవితంలో సహజం. ఫెయిల్ అయిన విద్యార్థులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచించారు. బుధవారం మదనపల్లి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ.. పది పాసైన, ఫెయిల్ అయిన విద్యార్థులు ఎవరు అధైర్య పడవద్దన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులపట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించి వారిని ఓదార్చాలని తెలిపారు. పది తప్పుపోతే వెంటనే సప్లమెంటరి ఉందన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థుల మనసు నొప్పించే విధంగా విద్యార్థులు తల్లిదండ్రులు ఎవరూ కూడా మాట్లాడవద్దన్నారు. అపజయం వెనుక విజయం దాగుంటుందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు అందరూ తెలుసుకోవాలని సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు మానసికంగా ఇబ్బంది పడుతుంటే వారికి ధైర్యం చెప్పి ఓదార్చాలన్నారు. జీవితం అమూల్యమైనదని ఎవరూ కూడా చేజేతులారా పాడు చేసుకోవద్దని ఈసారి కాకపోతే వచ్చే ఏడాది విజయం సాధించవచ్చని గుర్తు చేశారు.

# మహిళల భద్రతకు పెద్దపీట.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడితే కఠిన చర్యలే

## డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్..

## రౌడీషీటర్లపై ఉక్కుపాదం.. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి..

## పోలీసు అధికారులకు కర్నూల్ రేంజ్ డీఐజీ దిశానిర్దేశం..



**మదనపల్లె, ఏప్రిల్ 29, మనం న్యూస్.** :జిల్లాలో మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వారిపై నేరాలకు పాల్పడే వారి పట్ల ఎంతటి కఠినంగానైనా వ్యవహరించాలని కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన మదనపల్లెలోని అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయాన్ని (ఎస్పీ ఆఫీస్) సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి, నేరాల నియంత్రణపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా మహిళలు, బాలికలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారిపై డేగకన్ను వేయాలని, అలాంటి వారిని గుర్తించి కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. మహిళల నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రతి అధికారీ తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలన్నారు. అదేవిధంగా, జిల్లాలోని పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, వారు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించవద్దని సూచించారు. ఇక పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల స్పందిస్తూ.. ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, బ్లాక్ స్పాట్‌లను గుర్తించి తగిన భద్రతా ప్రమాణాలు పాటించేలా చూడాలని, అలాగే ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన)ఎం. వెంకటాద్రి మదనపల్లె డీఎస్పీ బి. పావనితో పాటు పలువురు సీఐలు, పాల్గొన్నారు.

# లోకేష్ బాబుకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 29,మనం న్యూస్.** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్ బాబు బుధవారం ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం కు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హాజరయ్యారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# చౌడేపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఐజీ కోయ ప్రవీణ్. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి.





**చౌడేపల్లి ఏప్రిల్ 29 మనం న్యూస్ :** చౌడేపల్లి పోలీస్ స్టేషన్లో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆకస్మిక అతనికి చేశారు పుంగునూరు రూరల్ సర్కిల్ పరిధిలో కేంద్రంగా ఉన్నటువంటి చౌడేపల్లి పోలీస్ స్టేషన్లో సర్కిల్ స్థాయిలో ఆయన తనిఖీలు నిర్వహించారు దాదాపు గంటసేపు పోలీస్ స్టేషన్లోని రికార్డులన్నిటిని తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు అక్కడే ఉన్న సరిహద్దులు తెలిపే మ్యాప్ ను పరిశీలించారు శాంతిభద్రతకు విఘాతం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మదనపల్లి డిఎస్పి పావని పుంగనూరు సిఐ సుబ్బారాయుడు పుంగనూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయిప్రసాద్ ఎస్ఐ చిన్న రెడ్డప్ప పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీటీసీల గౌరవ వేతనాన్ని మంజూరు చేయాలి నీ ఎంపీడీవో కు వినతి పత్రం



**చౌడేపల్లి ఏప్రిల్ 29 మనం న్యూస్ :** ప్రభుత్వం ఎంపీటీసీలకు అందించే గౌరవ వేతనాన్ని మంజూరు చేయాలని మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి నరసింహ రెడ్డి లు తదితరులు ఎంపీడీవో లీలా మాధవికి వినతి పత్రాన్ని అందించారు గత రెండు సంవత్సరాల నుంచి తమకు ప్రభుత్వం అందించే గౌరవ వేతనం మంజూరు కాలేదని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మంజూరు అయ్యేలా కృషి చేయాలని ఎంపీటీసీ సభ్యులు ఎంపీడీవోను కోరారు పలువురు ఎంపీటీసీలు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు

# సమిష్టి కృషితో మండల అభివృద్ధికి పాటుపడాలి. మండల ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్



**చౌడేపల్లి ఏప్రిల్ 29 మనం న్యూస్ :** సమిష్టి కృషి మండల అభివృద్ధికి పాటుపడాలని మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి యాదవ్ సుధాకర్ రెడ్డిలు అన్నారు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు అధి కారులు ప్రజా సమస్యలపై ఎప్పటి కప్పుడు స్పందించాల్సి ఉంటుందన్నారు ముఖ్యంగా ఖజూఝ పంచాయతీలలో సంబంధిత పాలకులను సమన్వయ పరచుకొని ముందుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు వేసవిలో తాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలన్నారు పలు గ్రామాలలో తాగునీటి ట్యాంకులకు పైపులేని కనెక్షన్ ఇప్పించాల్సి ఉందన్నారు అదేవిధంగా వీధి కాలువలు పారిశుధ్య రూపం లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు అనంతరం ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి పనితీరును సభలో వివరించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పార్వతి ఎంపీడీవో లీలా మాధవి పుంగనూరు పుంగనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ సెమీ పతి యాదవ్ చౌడేపల్లి సింగిల్ విండో చైర్మన్ హరి రాయల్ ఆయా శాఖలకు చెందిన అధికారులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# స్విమ్స్‌లో ఆందోళన ఉధృతి

## డైరెక్టర్ కార్యాలయం వద్ద కార్మికుల పోరాటం తీవ్రం





**తిరుపతి, ఏప్రిల్ 29 మనం న్యూస్ :** స్విమ్స్ ఆసుపత్రిలో కార్మికుల పోరాటం రోజురోజుకు మరింత ఉధృతమవుతోంది. 62వ రోజుకు చేరిన నిరసనలో భాగంగా, గత రెండు రోజులుగా వర్క్ టు రూల్ అమలు చేస్తున్న కార్మికులు, యాజమాన్యం నిర్లక్ష్యానికి నిరసనగా నేడు స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం ముందు ఎర్రటి ఎండలో భారీ ధర్నా నిర్వహించారు. మండుతున్న వేడిలోనూ గంటల తరబడి కూర్చుని తమ ఆవేదనను వ్యక్తం చేసిన కార్మికుల పరిస్థితి అక్కడి వాతావరణాన్ని ఉద్రిక్తంగా మార్చింది. ధర్నాను అడ్డుకోవడానికి ప్రయత్నించిన పోలీసులు, సిఐటియు నాయకుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. కార్మికుల న్యాయమైన డిమాండ్లను అణచివేయడానికి ప్రయత్నించడం దుర్మార్గమని సిఐటియు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం నిరసన కాదని, తమ జీవితాలను కాపాడుకోవడానికి చేస్తున్న పోరాటమని వారు స్పష్టం చేశారు. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ, "నెలల తరబడి కార్మికులు పడుతున్న కష్టాలను పూర్తిగా విస్మరించి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. హామీలు ఇచ్చి మోసం చేయడం తప్ప ఒక్క అడుగు ముందుకు వేయలేదు. వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే ఈ పోరాటం మరింత తీవ్రమవుతుంది" అని గట్టిగా హెచ్చరించారు.